




www.manavaarthamirror.com

మన
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం
07 ఆగస్టు 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## 75 ఢిల్లీ టూర్లతో తెలంగాణకు రేవంత్ తెచ్చిందేమిటి?

యాచించి కాదు.. శాసించే నాయకత్వమే తెలంగాణకు అవసరం

ఢిల్లీ సామంతులు కాదు.. తెలంగాణ స్వతంత్రులు కావాలి

తెలంగాణ ప్రయోజనాలు ఢిల్లీ చేతుల్లో బందీ

తెలంగాణకు దిక్సూచి జయశంకర్

జయశంకర్ ఆశయాలే బీఆర్ఎస్‌కు మార్గదర్శకం

కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని గట్టిగా నమ్మిన జయశంకర్

తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతిలో పెట్టడమే... జయశంకర్‌కు నిజమైన నివాళి బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

( హైదరాబాద్, మన వార్త మిర్రర్ )

ఢిల్లీ చుట్టూ 75 సార్లు ప్రదిక్షణలు చేసి తెలంగాణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిందేమిటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ముందు తాకట్టు పెట్టే రాజకీయాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు.



(మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్ రహదారులకు
# ఇక 'ఒకే వ్యవస్థ'

### ఓఆర్ఆర్ నిర్వహణపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి



కాంట్రాక్టర్ పనితీరుపై నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు

రోడ్డుపైనే వాహనాల నిలుపుదలతో ప్రమాదాలపై ఆందోళన

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు ఒకే వ్యవస్థలోకి

టీడీఆర్ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్ చేయాలని నిర్ణయం

రేడియల్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశం

కొంగరకలాన్-ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్-1కు గడువు

రోడ్ల నిర్మాణ నాణ్యత, పచ్చదనం, భూసేకరణపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్: హైదరాబాద్ మహానగర భవిష్యత్ రవాణా అవసరాలకు అనుగుణంగా రహదారి వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణలో లోపాలు, రహదారులపై వాహనాల అక్రమ నిలుపుదల, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఓఆర్ఆర్ నిర్వహణ విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. నిర్వహణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇతర ప్రధాన రహదారులను ఒకే సమగ్ర వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర రహదారుల అభివృద్ధి, నిర్వహణ, భూసేకరణ, రుణాలు, రోడ్డు నిర్మాణ ప్రాజెక్టుల పురోగతి, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### రోడ్డుపై వాహనాల నిలుపుదలపై నిఘా

ఔటర్ రింగ్ రోడ్డుపై ఎక్కడికక్కడ వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను రోడ్డుపై నిలిపినప్పటికీ.. వాటి వల్ల ఇతర వాహనదారులకు ప్రమాదం ఏర్పడకుండా

(మిగతా 2వ పేజీలో)

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం

ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం

ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు

పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం

సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన

వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు



## చంచల్‌గూడ జైలు నుంచి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణరెడ్డి విచారణ

సహచర ట్రైనీ ఆఫీసర్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణ రెడ్డి అరెస్ట్

రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం

చంచల్‌గూడ జైలు నుంచి విచారణ కోసం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

మరో మహిళతో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసిన కొత్త ఆధారాలు



## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు.. ఆగస్టు 15న రేవంత్ చేతుల మీదుగా పంపిణీ

సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం

డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు



# సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1: పీఎంవో సమీక్షలో వెల్లడి

9 కీలక అంశాల ఆధారంగా కేంద్ర హోం శాఖ మూల్యాంకనం

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుకు ప్రత్యేక ప్రశంసలు

ఫిర్యాదుల కోసం 1930 నంబర్‌కు డయల్ చేయాలని ప్రజలకు సూచన

సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్, బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా S4C కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రత్యేక ప్రశంసలు

(మిగతా 2వ పేజీలో)




వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం 07 ఆగస్టు 2026

## బోర్నపల్లిలో కోతుల దాడిలో గ్రామస్థుడికి తీవ్ర గాయాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో కోతుల దాడి రోజు రోజుకూ శ్రుతిమించుతోంది. గ్రామంలో గుంపులుగా తిరుగుతున్న కోతులు జనావాసాలపై పడి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇంతకుముందు కూడా ఇదే పరిస్థితి ఎవరికి చెప్పుకున్నా ప్రయోగం లేకపోయింది. తాజాగా గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కుంటల లక్ష్మణ్ పై కోతులు అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో అతనికి చేతి పైన తీవ్రమైన గాయాలవ్వడమే కాకుండా, వీపు భాగంలో కూడా గాయాలయ్యాయి. బాధితుడు ప్రస్తుతం స్థానిక ప్రాథమిక చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. ఇంట్లోంచి బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తోందని, నిత్యం బాటసారులు, చిన్నారులు, వృద్ధులపై కోతులు దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు, పంచాయతీ యంత్రాంగం స్పందించి, గ్రామంలో సంచరిస్తున్న కోతులను వెంటనే పట్టుకుని అడవుల్లో వదిలేయాలని, గ్రామానికి భద్రత కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## రాయికల్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 6

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాయికల్ లోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంఘం సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మానాల వెంకటి, ప్రధాన కార్యదర్శి కొమురోజు వెంకట రాములు, కోశాధికారి మానాల శ్రీహరి, సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, గట్టిపెల్లి నరేష్ కుమార్, పాలిక రవీందర్, శ్రీ గద్దె రాజు, గొల్లపల్లి వెంకటరమణ, సుతారి కిషన్, చింతల అజయ్ కుమార్, మగ్గిడి మురళి, కొత్తపల్లి లింగమూర్తి, కిషన్, అంజయ్య, గన్నవరం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలు బరువు, ఎత్తు ఉండేలా పౌష్టికాహారాన్న అందించాలి సర్పంచ్ తిరుపతి నాయక్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మంగ్యానాయక్ తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు అంగన్వాడి పిల్లలు ప్రతిరోజు అంగన్వాడి ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పిల్లలు వయస్సును బట్టి బరువు, ఎత్తు ఉండేలా పౌష్టికాహారాన్ని మాత్రమే తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, సూపర్ వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్ రమాదేవి, గంగజల, ఆశా వర్కర్, గర్భిణీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## అక్రమ బియ్యం పై అధికారుల కొరడా

కల్వకుర్తి, ఆగస్టు 6 వార్త మిర్రర్ ప్రతినిధి:– మార్చాల గ్రామ పరిధిలోని శ్రీ రామకృష్ణ రైస్ మిల్‌లో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యం (పీడీఎస్) బియ్యాన్ని డీసీఎం వాహనంలో లోడ్ చేస్తున్నారనే సమాచారం మేరకు సివిల్ సప్లై డీటీ హేమ్లా నాయక్, స్థానిక పోలీసులతో కలిసి మిల్లు పై ఆకస్మికంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో సుమారు 324 బస్తాలు (దాదాపు 162 క్వింటాళ్లు) పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం బియ్యంతో పాటు డీసీఎం వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై కురుమూర్తి తెలిపారు.



## భువనగిరి రైతు బజార్ లో జరిగే బోనాల మహోత్సవానికి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

### ఆహ్వాన పత్రాన్ని అందించిన రైతు బజార్ అధ్యక్షులు యాట నాగరాజు

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భవనగిరి రైతు బజార్ లో ఈనెల 8 శనివారం 9 ఆదివారం తేదీలలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవానికి హాజరుకావాలని సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారికి ఆహ్వాన పత్రాన్ని అందించారు రైతు బజార్ అధ్యక్షులు యాట నాగరాజు మరియు రైతు బజార్ ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు

# 75 ఢిల్లీ టూర్లతో తెలంగాణకు రేవంత్ తెచ్చిందేమిటి?

**యాచించి కాదు.. శాసించే నాయకత్వమే తెలంగాణకు అవసరం**

**ఢిల్లీ సామంతులు కాదు.. తెలంగాణ స్వతంత్రులు కావాలి**

**తెలంగాణ ప్రయోజనాలు ఢిల్లీ చేతుల్లో బందీ**

**తెలంగాణకు దిక్సూచి జయశంకర్**

**జయశంకర్ ఆశయాలే బీఆర్ఎస్‌కు మార్గదర్శకం**

**కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని గట్టిగా నమ్మిన జయశంకర్**

**తెలంగాణను మళ్లీ కేసీఆర్ చేతిలో పెట్టడమే... జయశంకర్‌కు నిజమైన నివాళి**

**బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

( హైదరాబాద్, మన వార్త మిర్రర్ )

ఢిల్లీ చుట్టూ 75 సార్లు ప్రదిక్షణలు చేసి తెలంగాణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చిందేమిటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ముందు తాకట్టు పెట్టే రాజకీయాలు రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేయడంపై తీవ్ర విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి 32 నెలల్లో 75 సార్లు ఢిల్లీకి వెళ్లారని, దాదాపు ప్రతి 13 రోజులకు ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. "ఢిల్లీకి సామంతులు కాకుండా స్వతంత్రులు కావాలి" అని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఆయన ఎప్పుడూ చెప్పేవారని పేర్కొన్నారు.తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను రద్దు చేయాలని ప్రయత్నిస్తోందని, జీఆర్ఎంబీ ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ఇప్పటికే ఆధారాలతో వివరించారని చెప్పారు. ఢిల్లీ పార్టీల చేతుల్లో తెలంగాణ మళ్లీ తల్లడిల్లుతోందని, తెలంగాణ కోసం పుట్టిన నిఖార్సయిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.పార్లమెంట్‌లో ఒక బీజేపీ ఎంపీ తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చినా, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, అప్పులు, అభివృద్ధి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ మిగులు రాష్ట్రమని బీపీఆర్ విఠల్ అధ్యయనాలు నిరూపించాయని, నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నా ప్రభుత్వం వాటిని వినియోగించలేకపోతోందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువని జయశంకర్ సార్ చెప్పేవారని గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి.. కేసీఆర్‌తోనే రాష్ట్ర సాధన సాధ్యమైందన్న కేటీఆర్హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ ఆశయాల సాధనే ఆయనకు అందించే నిజమైన నివాళి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. జయశంకర్ సార్‌తో పదేళ్ల పాటు కలిసి పనిచేసే అదృష్టం తనకు దక్కిందని కేటీఆర్ తెలిపారు. ఆయన ఒక ఎన్‌సైక్లోపీడియా, గొప్ప ఉపాధ్యాయుడని కొనియాడారు. ఈరోజు మనం తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా గౌరవించుకుంటున్న తీరుగానే.... ఉద్యమ కాలంలో కేసీఆర్ గారు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తనకు ఒక గాడ్ ఫాదర్ గా భావించారని కేటీఆర్ అన్నారులి.

స్వయం సమృద్ధి, ఆత్మగౌరవం, స్వయం పాలన అనే మూడు దశల ద్వారా తెలంగాణ సమాజాన్ని జయశంకర్ సార్ విశ్లేషించారని, పాలమూరు వెనుకబాటుతనాన్ని కూడా అదే కోణంలో వివరించారని అన్నారు. 2006, 2008 ఉప ఎన్నికల సమయంలో ఉద్యమానికి భావజాల వ్యాప్తి, ఆందోళన, డెమోక్రటైజేషన్ అనే మూడు పార్శ్వాలు ఉన్నాయని జయశంకర్ సార్ చెప్పారని గుర్తు చేశారు. "యాచించి కాదు.. శాసించి తెలంగాణ సాధించాలి" అనే ఆలోచనను కేసీఆర్‌లో నూరిపోసిన వ్యక్తి ఆయనేనన్నారు.

2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించిన రోజు జరిగిన సంఘటనలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ అరెస్టు, హన్మకొండలో ధర్నా, జయశంకర్ సార్ ఇంటికి వెళ్లిన ఘటనలు తన జీవితంలో భావోద్వేగ క్షణాలని చెప్పారు. "ఉద్యమం భాస్వరంలా మండుతుంది.. తెలంగాణ తప్పక వస్తుంది" అని జయశంకర్ సార్ తమకు ధైర్యం చెప్పారని, శ్రీకాంతాచారి వంటి అమరవీరుల త్యాగాలతో ఉద్యమం విజయవంతమైందన్నారు.ఢిల్లీలో జాతీయ మీడియాకు తెలంగాణ చరిత్రను, హైదరాబాద్ రాష్ట్ర ప్రత్యేకతను, ఫజల్ అలీ కమిషన్ సిఫార్సులను, ఆంధ్ర--తెలంగాణ విలీనానికి గల కారణాలను జయశంకర్ సార్ ఆధారాలతో వివరించేవారని తెలిపారు. "ఔవ ఖతీవ అశీ టఱస్త్రష్ట్రఱఅస్త్ర టశీతీ ఖ అవష శ్రీవ... ఔవ ఖతీవ టఱస్త్రష్ట్రఱఅస్త్ర ˜శీ తీవరశీతీవ ఖ శ్రీవ" అనే ఆయన మాటలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.కేసీఆర్‌తోనే తెలంగాణ సాధ్యమని జయశంకర్ సార్ బలంగా నమ్మేవారని, తెలంగాణ ప్రజలను చిన్నబుచ్చే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించేవారని కేటీఆర్ అన్నారు. జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం బీఆర్ఎస్ నిరంతరం పనిచేస్తుందని, తెలంగాణను మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

# మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు

**-పాఠశాల విద్యార్థులకు మధ్యవర్తృత్వం 3.0 పై అవగాహన కార్యక్రమం**

**-పాఠశాల స్థాయి నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలతో మెలగాలి- మెట్టు గోవిందరెడ్డి**

**-చిన్న సమస్య అయిన మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి- న్యాయవాది గౌస్ బాషా**







మాచర్ల మన వార్త మిర్రర్ ప్రతినిధి

మాచర్ల పట్టణ కేంద్రంలో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో దేశం కోసం మధ్యవర్తుత్వం 3.0 పై అవగాహన కార్యక్రమాన్ని దుర్గి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాచర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌస్ బాషా మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం ఉంటుందని తెలిపారు. చిన్న సమస్య కు కక్షలకు, గొడవలకు పోయి పోలీస్ స్టేషన్, కోర్టులు తిరిగి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు, భారత వానిలో నాటి నుండి నేటి వరకు మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడంలో ఎంతో సుఖంగా ఉంటామని తెలిపారు.

**విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలతో మెలగాలి- మెట్టు గోవిందరెడ్డి**

పాఠశాల స్థాయి నుంచే చిన్న గొడవలకు మనస్పర్థలు పెంచుకోకుండా ప్రతి సమస్యను తల్లిదండ్రులు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకునే తత్వాన్ని విద్యార్థులు నేర్చుకోవాలని తెలిపారు. క్షణికావేశంలో చిన్న సమస్యను కూడా పోలీస్ స్టేషన్ కు వెళ్లి అటు నుంచి కోర్టుకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడి నీ జీవితాలను ఆగం చేసుకోవద్దని విద్యార్థులకు ప్రజలకు వివరంగా తెలిపారు పల్నాడు జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఈ అనంతరం మాచర్ల పురవీధుల గుండా మధ్యవర్తృత్వం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పాఠశాల విద్యార్థులు మాచర్ల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళల భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 06చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామంలోని జెన్‌టెక్ కంపెనీలో గురువారం రోజున మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ, మహిళలు విధులు నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు సమాజంలో ఎదురయ్యే ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న షీ టీమ్స్, ఉమెన్ సేఫ్టీ, మహిళలపై నేరాల విభాగం ద్వారా అందుతున్న సేవలు, చట్టపరమైన రక్షణలపై సమగ్ర అవగాహన కల్పించారు.

అత్యవసర పరిస్థితుల్లో మహిళల భద్రత కోసం చౌటుప్పల్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు...

# తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్::::::

నేరేడు గొమ్ము ఆగస్టు 06 వార్త మిర్రర్:::: మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో నేరడు గొమ్ము మండల కేంద్రంలో నిర్వహించిన తల్లి వాళ్ల వారోత్సవాల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి వాటి అవసరాన్ని వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి తల్లి తొలి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు.ప్రభుత్వం తల్లి--శిశు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, గర్భిణులు మరియు బాలింతలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం

### చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 06

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.పురపాలక సంఘ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి జోహార్ జయశంకర్ కు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాంతం తపించిన ఆచార్య జయశంకర్ సేవలు, తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన దిశానిర్దేశం ఎప్పటికీ మరువలేనివని అన్నారు.జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్ గౌడ్, బద్రి గాలయ్య, బత్తుల వాణి విప్లవ్, బత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, పిల్లలమర్రి మధుసూదన్, మహమ్మద్ హన్ను, కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగా రాములు, సందగళ్ళ విజయ సతీష్, షేక్ నబీబి జానీబాబ, బాబా షరీఫ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు..





## భువనగిరి రైతు బజార్ లో జరిగే బోనాల మహోత్సవానికి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

### ఆహ్వాన పత్రాన్ని అందించిన రైతు బజార్ అధ్యక్షులు యాట నాగరాజు

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి రైతు బజార్ లో ఈనెల 8 శనివారం 9 ఆదివారం తేదీలలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవానికి హాజరుకావాలని సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారికి ఆహ్వాన పత్రాన్ని అందించారు రైతు బజార్ అధ్యక్షులు యాట నాగరాజు మరియు రైతు బజార్ ఆహ్వాన కమిటీ సభ్యులు తదితరులు

## గ్రామీణ ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్ పై కేంద్రం కీలక నిర్ణయం

### మన గ్రామాల్లోకి త్వరలో రానున్న బైక్ అంబులెన్స్




యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధిగ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్విచక్ర వాహన అంబులెన్సులకు అనుమతినిచ్చే దిశగా అడుగులు వేసింది.కేంద్ర మోటారు వాహన నిబంధనలు–1989కి సవరణలు చేస్తూ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఎల్ 2 కేటగిరీ బైక్లను అంబులెన్సులుగా మార్చేందుకు ప్రతిపాదించింది. దీనిపై 30 రోజుల్లోగా అభ్యంతరాలు తెలపవచ్చు.సూచనలు పరిశీలించిన తర్వాత తుది నోటిఫికేషన్ జారీ చేయనుంది కేంద్ర ప్రభుత్వం



## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 6ఆగస్టు 01 నుండి 07 వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత ప్రాయమని, అదే బిడ్డకు రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. తల్లిపాలలోనే సంపూర్ణ పోషకాలు, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అందుకే బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతాడని పేర్కొన్నారు. తల్లి-బిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్ గాజంగి గోదావరి మాట్లాడుతూ తల్లిపాలు తాగిన శిశువుకు అంటువ్యాధులు దరిచేరవని, రక్తహీనత రాదని తెలిపారు. తల్లిపాలు సులభంగా జీర్ణమై, భవిష్యత్తులో ఆస్తమా, అలర్జీ, శ్వాసకోశ, చర్మ వ్యాధుల నుండి బిడ్డను కాపాడుతుందని వివరించారు. అనంతరం 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి రమ్యకృష్ణ, ఏఎన్ఎం సుల్తానా, బాలింతలు, గర్భిణీలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లిపూర్ విద్యార్థులు ఎంపిక

.వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 6

ఇటీవల జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 10 సంవత్సరాల లోపు విభాగంలో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి చెందిన బట్టు అనన్య 60 మీటర్ల పరుగు పందెంలో లో గోల్డ్ మెడల్, 300 మీటర్ల పరుగు లో గోల్డ్ మెడల్, అండర్ 12 సంవత్సరాల విభాగంలో ఆర్.రాహుల్ 400 మీటర్ల పరుగు లో సిల్వర్ మెడల్ ,అలాగే 18 సంవత్సరాల విభాగంలో డిస్కస్ త్రో లో అల్లిపూర్ విద్యార్థిని పి. శిరీష గోల్డ్ మెడల్ సాధించి ఆగష్టు నెల 7నుండి 8 తేదీలలో హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, ఫిజికల్ డైరెక్టర్ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉపాధ్యాయులు గ్రామస్థులు అభినందించారు.

## మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమం

### ప్రతి విషయాన్ని మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కరించుకోవాలి- న్యాయవాది గౌస్ బాషా

### విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలతో మెలగాలి- మెట్టు గోవిందరెడ్డి







మన వార్త మిర్రర్ మాచర్ల ప్రతినిధి

మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో దుర్గి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యవర్తృత్వం పై అవగాహన కార్యక్రమంపై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌస్ బాషా హాజరై మాట్లాడుతూ మధ్యవర్తత్వం ద్వారా సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకుని ప్రశాంతమైన జీవనం కొనసాగించాలని అన్నారు. ప్రతి చిన్న సమస్యకు గొడవలు పెట్టుకుని కక్షలు కార్పన్యాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకుండా మధ్యవర్తుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. దేశం కోసం మధ్యవర్తుత్వం 3.0 భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

**శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ**

విద్యార్థి దశ నుంచి గొడవలు పెట్టుకోకుండా నైతిక, ఆధ్యాత్మిక విలువలతో మెలగాలని ఏ చిన్న గొడవనైనా మీ తల్లిదండ్రుల దగ్గరికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు మధ్యవర్తత్వం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతావని తెలిపారు. కార్యక్రమ అనంతరం మండల న్యాయ సేవా కమిటీ సభ్యులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్టేట్ బ్యాంక్ వరకు ర్యాలీగా నిర్వహించి గ్రామంలోని ప్రజలకు మధ్యవర్తంపై అవగాహన పెంచేలా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ వెంకట హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ బానిస, వలస విముక్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్...

### లిధ్యానంతో మోదీజీ 3 గంటల నిద్రతో దేశసేవ చేస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తున్నారు...

### ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 6

ఆంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ ఎదుర్కొన్న బానిసత్వం, వలస విధానాల నుంచి విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ అని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ సార్ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణకు నిధులు, నియామకాలు, ఉద్యోగాలు, నీటి వనరుల విషయంలో జరిగిన అన్యాయాన్ని దేశానికి తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ధ్యాన గురువులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానాన్ని ఆచరిస్తూ రోజుకు సుమారు మూడు గంటలే నిద్రపోయినా దేశరక్షణ, అభివృద్ధే ధ్యేయంగా దేశసేవలో నిరంతరం నిమగ్నమై పని చేస్తున్నారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు మోదీజీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాట్లాడుతూ, ధ్యానం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, చదువులో ఏకాగ్రత కలుగుతుందని, విద్యార్థులు మంచిగా చదివి



ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వి.డి.సి. చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య--వేణు, లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, రాంరెడ్డి, ధ్యాన గురువులు తులసి నర్సయ్య, లత, మమత, తేజశ్విని, సుమలత, రాజశ్రీ, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్, జియావుద్దీన్, ముజాహిద్, నీరజ, సమత, రాజం పాల్గొన్నారు.

## నేరేడుగొమ్ము గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల అభివృద్ధికి శంకుస్థాపన

### రూ.88.35 లక్షలతో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





నేరేడు గొమ్ము ఆగస్టు 06 వార్త మిర్రర్::నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో గిరిజన సంక్షేమ నిధులు రూ.88.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్, ప్రత్యేక మరమ్మత్తులు మరియు టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన విద్యార్థినులు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులతో చదువుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నేరేడుగొమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు సంబంధిత శాఖ ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి, పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నూతన ఊపు వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, కొత్త భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బందితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసిలు సీనియర్ నాయకుడు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య సోమాని నాయక్, పరిసర గ్రామాల సర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, హేమ్లా నాయక్, స్థానిక ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, పరిసర గ్రామాల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, రామావత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి - చలో హైదరాబాద్ కు తరలి వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం

దేవరకొండ ఆగస్టు 06 వార్త మిర్రర్:::::

విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్,ఇందిరా పార్క్ నిర్వహించిన విద్యార్థుల మహా ధర్నా కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ నాయకత్వం తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల కారణంగా వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫ్లీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో చదువుకునేటువంటి విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించి పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సభవాత్ వినోద్, నేతళ్ళ జైరాం,కే.మహేష్,ఏ.శివ, పరమేష్,పులిజాల శివ, కే.చరణ్,ఏ. రామ్మోహన్,నర్సింహా,చలపతి, అశ్వంత్,తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఝుఝుత్స్త్రు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# 90 కాస్ట్యూమ్స్‌లో



ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు. అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా




# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.